ఎమ్మెల్సీ కవితను కలిసిన జాగృతి నాయకులు

గజ్వేల్, ఫిబ్రవరి 23: గజ్వేల్ ఆర్అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లికి చెందిన పలువురు జాగృతి నాయకులు ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా ఆమె నివాసంలో ఆది వారం కలిశారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు గాంధారి వినోద్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ పల్లె రాజుగౌడ్, పేర్ల నవీన్‌కుమార్, నరేశ్ పాల్గొన్నారు.

మట్టి స్నానం ఆరోగ్యకరం

సిద్దిపేట, ఫిబ్రవరి23: మట్టి స్నానం ఆరోగ్యకరమని వ్యాసమహర్షి యోగా సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వ్యాసమహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి స్నాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి స్నానం శరీరంలోని అనేక రుగ్మతలను దూరం చేస్తుందన్నారు. ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా వ్యాస మహర్షి యోగా సొసైటీ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగా మట్టి స్నానాన్ని నిర్వహించామన్నారు. యోగా శిక్షకుడు తోట సతీశ్ మాట్లాడుతూ మట్టి స్నానం అనాదికాలం నుంచి ఉన్నా ఆచరించే వాళ్లు తగ్గిపోయారన్నారు. యోగాసన జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్ , వ్యాసమహర్షి యోగా సభ్యులు సురేశ్ ,సాయి తేజ, ఆనంద్ , కిషన్ పాల్గొన్నారు.

భాష నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి

పసిడి పలుకులు పుస్తకాలను ఆవిష్కరిస్తున కవులు

సిద్దిపేట టౌన్,ఫిబ్రవరి 23 : బాలబాలికలు భాష నైపుణ్యాన్ని అలవర్చుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని కవి అమ్మన చంద్రారెడ్డి ఆకాంక్షించారు.సిద్దిపేట పెన్షన్ భవనంలో ఆదివారం చంద్రారెడ్డి రచించిన పసిడి పలుకులు (బాల గేయాలు) గ్రంథ పరిచయ సభ జరిగింది.ఈ సందర్భంగా చంద్రారెడ్డి,కవి వరుకోలు లక్ష్మయ్య మాట్లాడుతూ..గ్రంథంలోని గేయాలు నేటి బాలలకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో కవులు వెంకటేశ్వర్లు,రాజిరెడ్డి, లక్ష్మయ్య, రాములు రాజిరెడ్డి పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

చిట్టాపూర్‌లో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న తోటమిత్రులు

దుబ్బాక,ఫిబ్రవరి 23: మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు సాయం అందించి అండగా నిలిచారు. దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి మండలం చిట్టాపూర్‌కు చెందిన సర్వేయగారి శ్రీనివాస్(44) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం శ్రీనివాస్ కుటుంబానికి టెన్త్ పూర్వ విద్యార్థుల బృందం రూ.27 వేల ఆర్థికసాయాన్ని అందజేసింది. కార్యక్రమంలో ర్యాకం శ్రీరాములు, భిక్షపతి, ప్రవీణ్, నర్సింహులు, అశోక్ పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ ఎదుట ముదిరాజ్‌ల ఆందోళన

ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన చేస్తున్న ముదిరాజ్ కులస్తులు

బెజ్జంకి, ఫిబ్రవరి 23: మండలంలోని గాగిల్లాపూర్ శివారులోని మోతుకుల కుంటలోని చేపలు మృతికి మైత్రి సాలివేంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వ్యర్థ జలాలు కారణమని ఆరోపిస్తూ ఆ ఫ్యాక్టరీ ఎదుట ముదిరాజ్ కులస్తులు ఆదివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు అక్కరవేణి పోశయ్య, సభ్యులు మాట్లాడుతూ ఫ్యాక్టరీ వ్యర్థ నీటిని కుంటలోకి వదలడంతో సుమారు రూ.5 లక్షల విలువ గల చేపలు మృతి చెందాయని, యజమాని నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుగ్గిళ్ల, గాగిల్లాపూర్ గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

వడ్డీ రహిత రుణాలు అందజేస్తున్నాం

సమావేశంలో మాట్లాడుతున్న రీజినల్ కోఆర్డినేటర్ ఇక్బాల్ హుస్సేన్

గజ్వేల్, ఫిబ్రవరి 23: ఆర్థికంగా వెనుకబడిన పర్గాలకు సాయం ఎంతో అవసరమని, అందుకు ఆ లక్ష్యాన్ని ముందుంచుకొని ఖిద్మత్ బ్యాంకు వడ్డీ రహిత రుణాలను అందుబాటులోకి తీసుకొచ్చి అందజేస్తున్నదని ఖిద్మత్ బ్యాంకు రీజినల్ కోఆర్డినేటర్ ఎండీ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఖిద్మత్ బ్యాంకులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు ద్వారా వెనుకబడిన కుటుంబాలు తమ జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకునే అవకాశం ఉందని, ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో ఆర్థిక స్థిరత్వం పెంచడం ప్రధాన లక్ష్యంగా ఖిద్మత్ బ్యాంకు ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణవాసులు జకీయొద్దీన్, జఫర్‌ఖాన్, ఖాసిం, మతిన్ పాల్గొన్నారు.

డీఈవోకు ఆహ్వాన పత్రిక అందజేత

జిల్లా విద్యాధికారికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న సరస్వతీరామశర్మ, నర్సింహారావు

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 23 : కొండపాక మండలంలోని మర్పడగలో కొలువుదీరిన విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున క్షేత్రంలో మంగళవారం మర్పడగ విజయదుర్గ కదంభం ఆవిష్కరణ మహోత్సవం జరుగుతుందని కృష్ణం వందే జగద్గురు సాహితీ పరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ కవి కవయిత్రి సరస్వతీరామశర్మ, రామం భజే శ్యామలం అధ్యక్షుడు సింగీతం నర్సింహారావు తెలిపారు. ఆదివారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశ్విత్ కుమార్‌కు ఆహ్వాన పత్రి అందజేశారు. మర్పడగ క్షేత్రంలో జరుగునున్న శివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదుర్గా మాతా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

- ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు



కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి



కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

చేర్యాల, ఫిబ్రవరి 23: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవల్లి మల్లికార్జున స్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. ఆరో ఆదివారానికి కరీంనగర్,వరంగల్ పూర్వ జిల్లాల నుంచి సుమారు 35వేల మందికి పైగా భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.స్వామి వారి క్షేత్రానికి వచ్చిన భక్తులు మల్లన్న స్వామి...మమ్మేలు స్వామి అని చేసిన నినాదాలతో స్వామివారి ఆలయం మార్మోగింది.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మల్లన్న దర్శనంతో భక్తులు పులరించిపోయారు. శనివారం రాత్రి నుంచే మొదలైన భక్తుల రాకా ఆదివారం సాయంత్రం వరకు కొనసాగింది. భక్తులు కోనేటిలో పవిత్ర స్నానా లు అచరించి క్యూ ద్వారా స్వామి వారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నా రు.భక్తులు అర్చనలు నిర్వహించగా మరికొందరు అభిషేకాలు చేసుకుని స్వామి వారికి తమ మొక్కులు తీర్చాలని వేడుకున్నారు. భక్త ల వసతి కోసం ఈవో కె.రామాంజనేయులు, ఏఈవో బుద్ధి శ్రీనివాస్,ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఒగ్గు పూజారులు, సిబ్బంది విధులు నిర్వర్తించారు. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ ఆధ్వర్యంలో చేర్యా ల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై రాజు నేతృత్వంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కొండపోచమ్మను దర్శించుకున్న తలసాని

జగదేవపూర్, ఫిబ్రవరి 23: మండలంలోని తీగుల్‌నర్సాపూర్ ప్రసిద్ధ కొండపోచమ్మ దేవాలయాన్ని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం దర్శించుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిఏడు కొమురవెల్లి మల్లన్నను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటామన్నారు. ఇందులో భాగంగానే కుటుంబ సభ్యులతో కలిసి కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయన్ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు మహేందర్‌రెడ్డి, కనకయ్య, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సామాన్యులపై భారం మోపుతున్న కేంద్రం

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ

సిద్దిపేట ఫిబ్రవరి 23: కార్మిక, ప్రజావ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్ ఉందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ అన్నారు. 'కేంద్ర బడ్జెట్ కార్మికుల, కర్షకులపై ప్రభావం' అనే అంశంపై సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట కార్మిక కర్షక భవన్‌లో జిల్లా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో కార్మిక కర్షక ప్రజావ్యతిరేక వైఖరి మరోసారి వెల్లడైందన్నారు. దేశంలో సామాన్యులపై భారం మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే మోదీ సర్కార్‌పై ప్రజలంతా నిరసించాలని పిలుపునిచ్చారు. బడ్జెట్ లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47వేల కోట్ల విలువచేసే వాటాలను విక్రయించాలని ప్రతిపాదించారన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ మయం చేసే విధంగా బడ్జెట్ లోటును పూడ్చేపేరుతో ప్రైవేటీకరణకు తెరలేపారని ఆందోళన వ్యక్తం చేశారు. బీమా రంగంలో 74 శాతం నుంచి 100% వరకు విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ దేశీయ బీమారంగాన్ని ప్రమాదంలో పడేశారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి రూ.5300 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని,అదే సమయంలో పారిశ్రామికవేత్తల రాయితీల కోసం రూ.13,145 కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. వ్యవసాయ రంగ బడ్జెట్ అంటూనే మోదీ ప్రభుత్వం గతంలో కంటే వ్యవసాయ రంగానికి రూ. 10వేల కోట్లు తగ్గించారన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల కోసం ఏమాత్రం నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు చేస్తున్నారన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి గ్యారెంటీ అని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రోజురోజుకు నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, రైతు సం ఘం రాష్ట్ర నాయకుడు యాదవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట మావో , సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల స్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సత్తిరెడ్డి, సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు భాస్కర్, చల్లారపు తిరుపతిరెడ్డి, తాడూరి రవీందర్, నాచగోని వేణుగోపాల్, మూడోజు కనకాచారి, సంధి టి రంగారెడ్డి, మామిడాల కనకయ్య, గొర్రె శ్రీనివాస్, లింగంపేట ఎల్లయ్య, ఆముదాల నర్సిరెడ్డి, గుండ్ర రవీందర్, ఆరుట్ల రవీందర్, రేపాక కుమార్, ప్రభాకర్, అంజయ్య, సుమన్, దాసరి బాలస్వామి పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులు నింపాలి



చేర్యాలలో మాట్లాడుతున్న అందె అశోక్

చేర్యాల, ఫిబ్రవరి 23 : తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు విడుదల చేసి వెంటనే చేర్యాల ప్రాంతంలోని చెరువులు నింపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేర్యాల ప్రాంత రైతుల కన్నీటికి కారకులు ఎవరని ప్రశ్నించారు. ఎండలు మరింత ముదిరి రైతులు పంటలు నష్టపోకుండా ఉండాలంటే తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేయాలని, అక్కడి నుంచి చెరువులకు పంపింగ్ చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు.చెరువులు నింపకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి బోరుబావుల నుంచి నీరు రావడం లేదన్నారు. చేర్యాల ప్రాంత రైతాంగ ప్రయోజనం కోసం నిర్మించిన తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, సిద్ధిరాం భద్రయ్య, గజ్జల సురేందర్, రఘు, నర్సయ్య పాల్గొన్నారు.

చేర్యాలలో 1991-92 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అ 'పూర్వ'సమ్మేళనం

చేర్యాల, ఫిబ్రవరి 23 : పట్టణంలోని పెద్ద మ్మగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 విద్యా సంవత్సరంలో టెన్త్ పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పట్టణంలోని వివేకానంద గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. అనంతరం పదేండ్ల పాటు చదువుకున్న స్నేహితులతో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

మద్దూరులో

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడంతో పాటు ఆటపాటలతో సందడి చేశారు.



మద్దూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శివరాత్రికి సర్వ సిద్ధం

శివరాత్రి జాతరకు సిద్ధమైన మోతె రామలింగేశ్వరస్వామి దేవాలయం

మిరుదొడ్డి, ఫిబ్రవరి 23 : ఉమ్మడి మిరుదొడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో శివరాత్రి పండుగను పురస్కరించుకొని శివాలయాలు సర్వం సిద్ధమయ్యాయి. మండలంలోని మోతె గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో పండుగ సందర్భంగా జరిగే జాతరకు గ్రామ మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఫిబ్రవరి 23: పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయం సమీపంలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఏఐసీసీ కార్యదర్శి పి విశ్వనాథన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే మరికొన్ని కొత్త పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా గ్రామాల్లో అభివృద్ధిని ఆపడం లేదన్నారు. ఇప్పటి వరకు 55వేల ఉద్యోగాలు ఇచ్చామని, త్వరలోనే మరిన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం 3గంటల వరకే ఉంటుందని, కార్యకర్తలు ఆ సమయంలోపే ఎక్కువ సంఖ్యలో ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తరలించాలని సూచించారు. విద్యావేత్త అయిన నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని కోరారు. ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు సమయంలో పొన్నం సహా అప్పటి ఎంపీల మంతా వలయంగా ఏర్పడి స్పీకర్‌కు రక్షణగా ఉండి తెలంగాణ ప్రకటన చేయించామని గుర్తుచేశారు. సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ శ్రీరామ్‌చక్రవర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, నాయకులు మంజులారెడ్డి పాల్గొన్నారు.

పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం

రాయపోల్,ఫిబ్రవరి 23 : మండలంలోని అనాజీపూర్‌లో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మూడు రోజుల పాటు పెద్దమ్మ ఉత్సవాలను నిర్వహించారు. కల్యాణం అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు.గ్రామ నాయకులు, వివిధ గ్రామాల నుంచి ఇచ్చిన భక్తులు పాల్గొన్నారు.

అనాజీపూర్‌లో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం నిర్వహిస్తున్న పూరోహితులు,అలయ కమిటీ సభ్యులు

ముగిసిన బ్రహ్మోత్సవాలు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 23 : ధూళిమిట్ట మండలంలోని బెక్కల్‌లో 15 రోజులు నుంచి కొనసాగిన రామలింగేశ్వర బ్రహ్మోత్సవాలు ఆదివారం సాయంత్రం అగ్నిగుండం ప్రవేశంతో ముగిశాయి. భక్తులు పెద్ద ఎత్తున అగ్నిగుండాలలో పాల్గొన్నారు. ఆలయ డైరెక్టర్లు, భక్తులు హాజరయ్యారు.

అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న ఆలయ అర్చక బృందం

తెలంగాణ గ్రామీణ బ్యాంక్

ప్రధాన కార్యాలయం: హైదరాబాద్ ప్రాంతీయ వ్యాపార కార్యాలయం: సిద్దిపేట
శాఖ: చిన్నకోడూర్ శాఖ (8188)

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయ స్వాధీనం)
{రూల్ 8(1) మరియు (2) క్రింద} (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **తెలంగాణ గ్రామీణ బ్యాంక్, గతంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చిన్నకోడూర్ (8188) శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీతలు: 1) శ్రీ మిద్దెల మహేష్ తండ్రి శ్రీనివాస్, సెల్ నెం.8008333107, 2) శ్రీ మిద్దెల కనకవ్వ భర్త శ్రీనివాస్**, నివాసం: ఇం.నెం.8-10, చిన్నకోడూర్ (గ్రామం మరియు మండలం), సిద్దిపేట్ జిల్లా-502276, TL- జనరల్ పర్పస్ అసెట్ బ్యాక్డ్ టర్మ్ లోన్ అకౌంట్ నెం.73155172878 వారికి **19-11-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం 19-11-2024 నాటికి **రూ. 3,82,132/- (మూడు లక్షల ఎనభై రెండు వేల ఒక వంద ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలను** తిరిగి చెల్లించాల్సిందిగా కోరుకున్నారు. అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలతో సహా పైన తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటును 19.11.2024 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీని మీరు చెల్లించవలెను.
సదరు డిమాండ్ నోటీస్ జారీచేసిన తర్వాత కూడా రుణగ్రహీత/హామీదారు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **18-02-2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 19.11.2024 నాటికి **రూ. 3,82,132/- (మూడు లక్షల ఎనభై రెండు వేల ఒక వంద ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ, ఖర్చుల మొత్తం కొరకు **తెలంగాణ గ్రామీణ బ్యాంక్, గతంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చిన్నకోడూర్** చార్జ్‌కు లోబడి ఫుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.3647/2018 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.1090/2019 ఎస్ఆర్ఓ సిద్దిపేట్ (రూరల్), తేదీ: 31.12.2018 ప్రకారం, **శ్రీ మిద్దెల మహేష్ తండ్రి శ్రీనివాస్** పేరున, సిద్దిపేట్ జిల్లా, చిన్నకోడూర్ గ్రామం మరియు మండలం, చాకలివాడ వద్ద గల 139.00 చ.గజాలు విస్తీర్ణం, ఇం.నెం.8-10 యావత్తు, **సరిహద్దులు: తూర్పు:** సిసి రోడ్, **పడమర:** సిసి రోడ్, **ఉత్తరం:** రాముని రాజేషం ఇల్లు, **దక్షిణం:** సిసి రోడ్,

తేది: 18-02-2025 ప్రదేశం: సిద్దిపేట **సం/- అధీకృత అధికారి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్**

తరుణిమిత్ర అవార్డు అందజేత

గజ్వేల్; ఫిబ్రవరి 23: మా జ్యూరీ తరుణిమిత్ర అవార్డును సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ ఆధ్వర్యంలో ఇచ్చిన అవార్డుల్లో భాగంగా ఆదివారం అటవీ సెక్షన్ అధికారి పవన్‌కుమార్‌కు హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. అవార్డును ఐపీఎస్ అధికారి దమయంతి, మమతార ఘువీర్ ప్రదానం చేశారు.

మందుబాబులకు అడ్డాగా సమీకృత మార్కెట్

గజ్వేల్, ఫిబ్రవరి 23: గజ్వేల్ సమీకృత మార్కెట్ ఆవరణలో ఆదివారం ఉదయం మద్యం సీసాలు దర్శనమిచ్చాయి. కూరగాయలు, మాంసం విక్రయదారులు వెళ్లే ప్రధాన మార్గంలో మద్యం సీసా, గ్లాసులు, కవర్లు కనిపించడంతో కంగుతిన్నారు. పర్యవేక్షణ లోపించడంతో రాత్రి సమయంలో మందుబాబులు మద్యం తాగేందుకు అనువుగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్‌లో పారిశుధ్య నిర్వహణ గాలికొదిలేశారని, మార్కెట్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ పర్యవేక్షణ లేదని వ్యాపారులు వాపోయారు.

పొంచి ఉన్న ప్రమాదం!

రాయపోల్,ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన గేటుకు మరమ్మతు చేయలేదు. కిందికి వంగిన గేటు ఎప్పుడు పడుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయగా కేవలం కొన్ని పనులు మాత్రమే చేసి చేతులు దులుపుకొన్నారు. ప్రధాన గేటుకు మరమ్మతు చేయక పాఠశాలకు తాళం వేయడం లేదు. దీంతో పాఠశాల ఆవరణలోకి పలువురు వచ్చి రాత్రి సమయంలో మద్యం తాగి బాటిళ్లు అక్కడే పడేస్తున్నారు. పాఠశాల గేటుకు మరమ్మతు చేయక